# పారిశుద్ధ్యం పనులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా









**ఆదిలాబాద్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం)**
పారిశుద్ధ్యం పనుల పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను హెచ్చరించారు.బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల,పోతగూడ లను సందర్శించారు. ఖండాలలోని అంగన్వాడి కేంద్రం, పోతగూడ ప్రభుత్వ గిరిజన శాటిలైట్ సెంటర్ ఆకస్మికంగా తనఖీ చేసారు.మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద ఫ్లాట్ ఫాం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని , ట్యాంక్ చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రం లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని , మెనూ ప్రకారం ఏరోజుకారోజు అందించాల్సిన ఆహారాన్ని అందిస్తున్నారా, లేదా పరిశీలించారు.కోడిగుడ్లు చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు అందించాలని, మంచి నీరు త్రాగి నీటి రుచిని పరిశీలించారు. ప్రభుత్వ గిరిజన శాటిలైట్ సెంటర్ పోతగూడ ను సందర్శించి స్టోర్ రూం, నీటి పరీక్షలను పరిశీలించి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు.వంట గది పరిసరాలు, స్టోర్ రూం లోని సరుకులు, టాయిలెట్స్, పరిశుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాలలోని సమస్యలను అమ్మ ఒడి వెహికల్, మిషన్ భగీరథ నీరు, సిగ్నల్స్ రావడం లేదని గ్రామస్తులు జిల్లా పాలనాధికారి దృష్టికి తీకురాగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సూర్యకాంత్, ఎంపిడిఒ, ఎంపీఓ, డిటి, పంచాయతి సెక్రటరీ, అంగన్వాడి టీచర్, సీడీపీఓ సూపర్వైజర్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు

# పద్మల్ పూరి కాకో బాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...!!

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**దండేపల్లి ఆగస్టు 14(ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలోని గోదావరి తీరంలో ఉన్న గుడిరేవు గ్రామంలో కొలువుదిరిన ఆదివాసీల ఆరాధ్య దేవత పద్మల్ పూరి కాకో బాయి ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం పద్మల్ పూరి కాకో బాయి దేవత ఆలయాన్ని సందర్శించి,ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,వాటిని పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆలయంలో మార్బుల్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుడిమెత సోము,కమిటీ సభ్యులు మోహన్ రావు,మాజీ సర్పంచ్ చిట్ల మంజు భార్గవి,యూత్ కాంగ్రెస్ నాయకులు సలావుద్దీన్(సల్లు),చిట్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణనాథుల విగ్రహాలను ప్రతిష్టాపన చేసి పూజించాలి

## -ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ - దేశభక్తి గీతం సిడి ఆవిష్కరణ





**దస్తురాబాద్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని,వచ్చే నెలలో వినాయక నవరాత్రులలో మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపించాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం దస్తురాబాద్ మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో దేశభక్తి పాట సిడిను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.భూమి మీద పెరుగుతున్న కాలుష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టర్ అఫ్ ఫ్యారీస్ గణేష్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టాపించి పూజించాలన్నారు. ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన వనరులతో మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేసి భక్తులకు విజ్ఞప్తి చేశారు. 1996 సంవత్సరంలో తన సొంత గ్రామమైన కల్లూరుగూడాలో మిత్రులతో కలసి మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేసి పూజించే వాళ్ళమని గుర్తు చేశారు.పర్యావరణ కాలుష్యం జరగకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహ ఆలయ పూజారికాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**దస్తురాబాద్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం)** మండలంలోని గోడిసిర్యాల గ్రామవాసీ కాంగ్రెస్ కార్యకర్త జక్కుల లక్ష్మి నారాయణ,గోడిసిర్యాల గోండుగూడా వాసీ తొడసం రాజు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజ కవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్లి ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపా రు. ఈ కార్యక్రమంలో దస్తురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**దస్తురాబాద్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం)**
నిరు పేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తోందని,పేషంట్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా 11 మంది లబ్ధిదారులకు 330,000లక్షల విలువలు గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆపద సమయంలో పేషంట్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చును సీఎంఆర్ఎఫ్ తక్షణ సహాయం కింద ఎల్ఓసీ ద్వారా నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఆపదలో ఉన్న రోగులకు సీఎంఆర్ఎఫ్ పథకం సంజీవినిలా పని చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రతి ఇంటితో పాటు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో మొక్కలను నాటాలన్నారు.చెట్లను పెంచితేనే మానవ మనుగడ సాఫీగా సాగుతుందని తెలిపారు.టైర్లలో కొబ్బరి చిప్పలలో, ట్యాంకులలో నిరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నిరు నిల్వ ఉంటే డెంగ్యూ,మలేరియా, టైపాయిడ్, కలరా లాంటి వ్యాధుల బారిన పడతామని,ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పెట్రో కార్, హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాలను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ...





**బెల్లంపల్లి,ఆగస్టు 14( ప్రభాత సమాచారం)**
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరెట్ మంచిర్యాల జోన్ పరిధిలోని పెట్రో కార్, రక్షక్ మరియు హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ , బెల్లంపల్లి ఎం,టి.ఓ సంపత్‌తో కలిసి బుధవారం పెట్రో కార్ , హై వే పెట్రోలింగ్ వాహనాలను పరిశీలించారు. వాహనల పనితీరు, నిర్వహణ, ట్యాబ్స్ పనితీరు, వి హెచ్ డబ్ల్యూ సెట్ పనితీరు, జీపీఎస్ పనితీరు, టూల్ కిట్స్ తనిఖీ చేసి వారు నిర్వహిస్తున్న విధుల గురించి డ్రైవర్ లను డీసీపీ అడిగి తెలుసుకోన్నారు. ఈ సందర్భంగా డిసీపీ గమాట్లాడుతూ మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు, ఇతర అధికారులకు తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. విధులలో ఉన్నపుడు పోలీసు యునిఫామ్ తప్పని సరిగ ధరించాలి. డ్రైవింగ్ సమయంలో ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించండి. ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు. మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. వాహనాన్ని ప్రభుత్వ విధులకు మాత్రమే వినియోగించాలి. పోలీసు వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, టైర్లు, అద్దాలు, ఇంజిన్, మైక్, లూబ్రికెంట్లు, బ్రేకులు మరియు జీపీఎస్ వ్యవస్థను నిరంతరం తనిఖీ చేయాలి. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. పెట్రోల్ వెహికల్, హైవే పెట్రోలింగ్ వెహికల్ మూమెంట్ ని ఐటీ కోర్ టీమ్, పీసీఆర్ టీమ్ ఎప్పుడు గమనిస్తూ ఉంటాయని తెలిపారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించినట్లయితే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ ఫూలాజీ బాబా జయంతి ఉత్సవాలకు నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యేను కలసిన అంద్ ఆదివాసీ సంఘం సభ్యులు



**ఉట్నూర్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం)**
ఈనెల 29, 30 తేదీలలో కొమరం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో నిర్వహించే సద్గురు శ్రీ ఫూలాజీ బాబా జయంతి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలని అంద్ ఆదివాసీ సంఘం నాయకులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సద్గురు శ్రీ ఫూలాజీ బాబా జయంతి వేడుకలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. శాతాప్తి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న నైపథ్యంలో కమిటీ విన్నపం మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,జిల్లా మంత్రి సీతక్క, ట్రైబల్ సెక్రటరీ-కమిషనర్ కు జయంతి ఉత్సవాల్లో పాల్గొనేలా వారితో మాట్లాడతామని తెలిపారు. రెండు రోజులపాటు ఆర్టీసీ బస్సులు, మెడికల్ క్యాంపు,ఆర్టీసీ మొబైల్ మరుగు దొడ్లు 2, ఐటీడీఏ పిఓతో మాట్లాడి ఉత్సవాలకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంద్ ఆదివాసీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన వడగల్పూర్ (కే)పటేల్లు,గ్రామస్తులు



**ఉట్నూర్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం)**
మండలంలోని వడగల్పూర్ (కే) గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ను వడగల్పూర్-(కే) నూతన గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల పటేల్లు,గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. తమ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు ధనసరీ సీతక్క,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపటేల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ పథకం

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఉట్నూర్ ఆగస్టు 14(ప్రభాత సమాచారం):** పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా ఎంతగానో దోహదపడుతోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు రూ. 551000 విలువలగల చెక్కులను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఆపద సమయంలో రోగి ఆపరేషన్ చేసుకోవడానికి అయ్యే ఖర్చును సీఎంఆర్ఎఫ్ (ఎల్ఓసి)ను అందించి తద్వారా మెరుగైన వైద్య సేవలు చేసుకొనే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం సంజీవినిలా పని చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులులబ్ధిదారులు పాల్గొన్నారు.



